# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 217 | హైదరాబాద్ | బుధవారం | 20- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

- కిరాయి మూకలతో చెరేగితే చండాడుతాం
- దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం
- కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి
- తెలంగాణను అప్పలతో ముంచారు
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్




**వరంగల్,నవంబర్19ప్రజాక్షేత్రం:**

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం– ప్రజా పాలన–ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్

మిగతా 2లో..

## మహారాష్ట్రలో నేడే పోలింగ్

- 288 స్థానాలకు పోటాపోటీ
- అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ



## విధుల్లో ఉద్యోగుల నిర్లక్ష్యం

- ఆరుగురిని సస్పెండ్ చేసిన కలెక్టర్

**పెద్దపల్లి,నవంబర్19ప్రజాక్షేత్రం:**

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో పని చేసే ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం ముత్తారం ఎంపీడీవో కార్యాలయానికి ఉదయం



11.30 గంటలకు ఆకస్మిక తనిఖీ నిర్వ హించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజర వడం గమనించారు.

మిగతా 2లో..

## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

- అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు
- హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా
- నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి
- లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన
- ఏ క్షణాన మా భూములు పోతాయో అని భయం
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్

**హైదరాబాద్,నవంబర్19ప్రజాక్షేత్రం:**

కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నా రంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్దాల పునా దుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చ పై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ



ఎందుకు ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవం త్ చెప్పాలి. మేము సిద్ధంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో

మిగతా 2లో...

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

- రెగ్యులరైజ్ జివో 16 కొట్టివేత
- క్రమబద్దీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి
- రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యుగులు





**హైదరాబాద్,నవంబర్19ప్రజాక్షేత్రం:**

కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన

మిగతా 2లో...

## మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

- సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం
- లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం
- వరంగల్ వేదికగా మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరాలు

2లో



## ఇందిరగాంధీకి ఘనంగా నివాళి

- నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే



**న్యూఢిల్లీ,నవంబర్19ప్రజాక్షేత్రం:**

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం

మిగతా 2లో...



## పెరుగుతున్న చలి తీవ్రత

**హైదరాబాద్,నవంబర్ 19 ప్రజాక్షేత్రం:**

రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో

మిగతా 2లో...

## అక్రమాలు కూల్చడమే కాదు...


- చెరువుల రక్షణకూ కఠిన చర్యలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**సంగారెడ్డి,నవంబర్19ప్రజాక్షేత్రం:**

అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్దరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్

మిగతా 2లో...



## మావోయిస్ట్ విక్రమ్‌గౌడ్ ఎన్‌కౌంటర్

**హైదరాబాద్,నవంబర్19ప్రజాక్షేత్రం:**

20 ఏళ్లుగా కర్ణాటకకు కంటిలో నలుసుగా ఉన్న మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ కిల్లర్ విక్రమ్ గౌడ్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఉడిపిలో జరిగిన ఎదురు కాల్పుల్లో విక్రమ్ గౌడ్ మృతిచెందాడు.నక్సల్ నాయకుడు విక్రమ్ గౌడ

మిగతా 2లో...

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

మెదటిపేజీ తరువాయి

తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చ రించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలి సొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీ ఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యు ల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగా లు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా.. రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా. ఆయన ఏం చెప్పాలను కుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పు డు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయ న రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండి పడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలో కి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగా ణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నా రని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మార నున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజ లంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరు లుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్ల పాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీమాఫీ చేస్తాం అని సీఎం ప్రకటిం చా రు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇంది రమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్య మంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సి న బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రి గా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చి న తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభ నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజ కవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్య మేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రె స్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరే షన్ మేయర్‌గా కూడా ఓ మహి ళలే ఉందని సీఎం చెప్పు కొచ్చా రు. వారి రుణం ఇంకా తీర్చు కోవాల్సిన అవసరం ఉందని ప్రజా పాలన విజయోత్సవ సభ లో రేవంత్ రెడ్డి చెప్పారు.

తెలంగా ణను అవమానించిన, వ్యతి రేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రా బాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

వరంగల్,నవంబర్19(ప్రజాక్షేత్రం: అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమ లు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజా పాలన విజయోత్సవ సభ లో భట్టి మాట్లాడారు. వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం. వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం వారికి కల్పిస్తున్నాం అని భట్టి తెలిపారు. మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తామని ప్రకటించారు. మహిళలను లక్ష్యాధికారు లను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవ కాశం మహిళలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ తొలి సభ నిర్వహించారు. ఈ సభకు హాజరై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టిన భట్టి.. రాష్ట్రంలో మేం అధికారంలోకి రాగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలతో మహిళా సాధికారతకు కృషి చేశామని గుర్తు చేశారు. మహిళల కోసం మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని..రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం కోసం ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఈ విషయం చెప్పేందుకే ఇక్కడ సభ పెట్టామని తెలిపారు. వరంగల్ పట్టణాభివృద్ధి కోసం దాదాపు రూ.6 వేల కోట్ల నిధులు మంజూరు చేశామని.. వరంగల్?ను మహా నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ వాగ్దానాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని.. అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నామన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం నెరవేరస్తోందని అన్నారు. వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. డిజిటల్ విధానంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. కాళోజీ జీవిత విశేషాలను తెలిపేలా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కళాక్షేత్రం ముందు ఏర్పాటు చేసిన కాళోజీ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.

## మహారాష్ట్రలో నేడే పోలింగ్

ముంబై,నవంబర్19(ప్రజాక్షేత్రం: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర ఉత్కంఠనెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడి మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోడీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామాగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్నే తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలంద్ దేవర పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ థాకరే శివసేన తరఫున ఆయన కుమారుడు ఆదిత్య థాకరే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలంద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య థాకరే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చాయి. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటకీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండేకు మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.

## విధుల్లో ఉద్యోగుల నిర్లక్ష్యం

మెదటిపేజీ తరువాయి

బయోమెట్రిక్ అటెండె న్స్ రిజిస్టర్లు పరిశీలించారు. కాగా, సదరు సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులు గా విధులకు దుమ్మా కొట్టడం గమనించిన కలెక్టర్, పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముత్తారం మండల ఎంపీ డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండీ ఖాదర్ పాషా, జూనియర్ అసిస్టెంట్ వి. నరేష్, కార్యాలయ సభర్డినేట్ ఎండీ ఫయాజ్, ఎంపీడీవో కార్యాలయలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సురేందర్, ఫయాజ్, జైపాల్‌ను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇందిరగాంధీకి ఘనంగా నివాళి

మెదటిపేజీ తరువాయి

ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ.. నివాళులర్పించారు. దేశ్యా ప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు, కమలా నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.

## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

మెదటిపేజీ తరువాయి

మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా అంటూ ప్రశ్నలు కురిపించారు. నర్మ దా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాల న సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూము లు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయ త్నాలు చేస్తున్నారు. కొడంగల్‌లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్న ం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిం చారు. రైతులు నక్సలై ట్లు కాదు.. వేరే వాళ్ళ భూములు అడగడం లేదు.. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎంతో మందిముఖ్య మంత్రు లను చూశాం.. కానీ రేవంత్ లా ప్రజలను ఇంతగా ఎవరు హింసించలేదు. మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని.. కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయా లని చూస్తున్నారు. ఒక వైపు హైడ్రా కూల్చివేతలు.. మరోవైపు లగచర్ల లాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారని ఈటెల విమర్శలు చేశారు. మహా లక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరుపుతు న్నా యా అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యా యి. మీ మేనిఫెస్టో ఏమయ్యింది. మహిళలు, రైతులు, విద్యార్థు లు, నిరుద్యోగులకు ఇచ్చిన హమీలు ఏమయ్యాయి. ఆర్టీసీ కార్మి కులకు పీఆర్సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా... రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్య లు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైందన్నారు. రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. రేవంత్ ! నీ స్థాయి ఎంత మహారాష్ట్ర వెళ్లి ప్రధానిపై ఇష్టారాజ్యం గా మాట్లాడు తున్నావు. ప్రజాక్షేత్రంలో ఒకలా . ! ఢిల్లీ వెళ్లి మోదీ ని కలిసినప్పుడు మరోలా వ్యవహరిస్తున్నావు. ఏ వర్గాన్ని వదల కుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ మోసం చేశాడని మండి పడ్డారు. నెలనెలా నాలుగు వేల రూపాయలు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైంది ఆర్టీసీ కార్మికులకు ఇస్తామని చెప్పిన రెండు పెండింగ్ పీఆర్సీలు ఎందుకు ఇవ్వడం లేదు. కడుపు నొప్పి లేస్తే టాబ్లెట్ దొరకదు.. కానీ కిరాణా కొట్టులో మాత్రం లిక్కర్ దొరుకుతుంది. హామీలు నెరవేర్చకుండా.. ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ మంత్రులే అంటున్నారు. రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలి. చట్టాన్ని మరిచిపోయి బాసుల మాట వింటున్న అధికారులు భవిష్యత్తు పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. భూములు లాక్కోవడానికి నీ అయ్య జాగీరు కాదని హెచ్చరించారు.. రేవంత్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. గతంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలుగా పనిచేసిన వారు బిల్లుల కోసం పోతే పది శాతం కమిషన్ తీసుకుంటున్నారని దుయ్యబట్టారు.

## పెరుగుతున్న చలి తీవ్రత

మెదటిపేజీ తరువాయి

9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.4 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 12.8 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మంగల్‌పల్లిలో 11.4 డిగ్రీలు, దక్షిణ హైదరాబాద్‌లో 13 నుంచి 15 డిగ్రీలు, కోర్ సిటీలో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న ఎనిమిది రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## అక్రమాలు కూల్చడమే కాదు...

మెదటిపేజీ తరువాయి

అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్ పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగ ర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

మెదటిపేజీ తరువాయి

కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ... సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమ బద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ ఎస్ ప్రభుత్వం వేలాదిమందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్య ంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యో గులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్య ం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూల రైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హై కోర్టు నుంచి తమ కు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికా రులు చెబుతు న్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీ కరి స్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళా శాల ల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీ కరిం చారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టు లో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూని యర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు (ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టు లు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లు గుర్తిం చిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీ ఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగు లు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యో గుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొం టూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టి వేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యో గులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడు తున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

## మావోయిస్ట్ విక్రమ్‌గౌడ్ ఎన్‌కౌంటర్

మెదటిపేజీ తరువాయి

హతమైనట్లు రాష్ట్ర హోంమంత్రి జి పరమేశ్వర ధృవీకరించారు. విక్రమ్ గౌడ్ మావో కార్యకలాపాల్లో చురుగ్గా ఉంటాడని.. రాష్ట్రాల మధ్య నిత్యం తిరుగుతున్నాడని తెలిపారు. 2018 నుంచి కర్ణాటకలో నక్సల్స్ కార్యకలాపాలు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.రెండు దశాబ్దాలుగా విక్రమ్ గౌడ్ పోలీసులకు తప్పించుకుని తిరుగుతున్నాడు. సోమవారం ఉడిపిలోని కబ్బినాలే అడవుల్లో యాంటీ నక్సల్ ఫోర్స్ ఆపరేషన్ నిర్వహించింది. వారికి ఎదురుపడ్డ విక్రమ్‌ను యాంటీ నక్సల్ ఫోర్స్ హతమార్చింది. ఉడిపి జిల్లాలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్ జరగడం ఇదే మొదటిసారి. ఐదుగురు మావోయిస్టులు కిరాణా సామాగ్రి తీసుకునేందుకు వచ్చినట్లు ఉడిపి పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఉడిపి పోలీసు సిబ్బంది హెబ్రీ తాలూకా సమీపంలోని ఒక ప్రదేశానికి వెళ్లారు. విక్రమ్ గౌడ్ నక్సల్స్ ఉద్యమంలో కీలక వ్యక్తి అని, దశాబ్దాలుగా పట్టుబడకుండా తప్పించుకున్నాడని హోంమంత్రి పరమేశ్వర తెలిపారు. "నక్సల్ గ్రూప్ చురుకుగా ఉండేది, మరియు విక్రమ్ చాలా కాలంగా వాంటెడ్ నక్సల్ నాయకుడు. ఆపరేషన్ సమయంలో అతను పోలీసు అధికారులపై కాల్పులు జరిపాడు, ప్రతీకార చర్యను ప్రేరేపించాడు, దాని ఫలితంగా అతని మరణానికి దారితీసింది,"అని పరమేశ్వర చెప్పారు.కబ్బినాలే అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని పేర్కొన్నారు. విక్రమ్ గౌడ్ ఎదురుపడగా.. అతనితో పాటు మరో ఇద్దరు ముగ్గురు వ్యక్తులు అడవిలోకి తప్పించుకున్నారని హోంమంత్రి వెల్లడించారు. మిగిలిన అనుమానితుల జాడ కోసం ఏఎన్ఎఫ్ బృందం కూంబింగ్ కార్యకలాపాలను ముమ్మరం చేసిందని మంత్రి తెలిపారు.

## మానవ హక్కుల రక్షణకు కృషి చేస్తాం

- హెచ్ఆర్ఏ అసోసియేషన్ అల్ ఇండియా మెయిన్ ఆర్గనైజర్ ఆల్ఫా కృష్ణ




**దాబా గార్డెన్స్, నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**

ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ అల్ ఇండియా కు మెయిన్ ఆర్గనైజర్ గా నేషనల్ బోర్డ్ కమిటీ ఆఫ్ ఇండియా సిఫార్సుపై తననునియమించినట్లు సన్ని కృష్ణ రాజయ్య బయగాని (ఆల్ఫా కృష్ణ ) తెలియజేశారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ ఆక్టివిటీస్ అసోసియేషన్ నేషనల్ బోర్డు కమిటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ కామేష్ గాడి తనను జాతీయ స్థాయిలో మెయిన్ ఆర్గనైజర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. సమాజంలో అన్యాయం, అణచివేత, అవినీతి, సామాజిక, విద్యారంగాన్ని అధిగమించడం ద్వారా రాజ్యాంగం ద్వారా అందించబడిన హక్కులను సాధికారత, సాధికారత కల్పించే లక్ష్యంతో, మన ప్రజాస్వామ్య దేశం యొక్క స్థిరమైన అభివృద్ధి కోసం ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ లక్ష్యాలు, విధానాలను అండర్లైన్ చేసే పని అప్పగించబడిందన్నారు.ఈ పదవి మూడు సంవత్సరాలు పాటు ఉంటుందన్నారు.ప్రజలకు ఆర్టిఐ చట్టం, మానవ హక్కులను ప్రోత్సహించడం, ఆర్టిఐ హ్యూమన్ రైట్స్, యాక్టివిస్ట్ అసోసియేషన్ తరపున సంబంధిత సామాజిక కార్యకలాపాలను కొనసాగిస్తామని తెలిపారు.

## రైతులు సన్న వడ్ల బోనస్ సద్వినియోగం చేసుకోవాలి

- ఏ ఈ ఓ అనిత



**నర్సాపూర్ నియోజకవర్గనవంబర్ 18( ప్రజాక్షేత్రం)**

నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో సన్న వడ్లు బోనస్ 500.రు.. విషయంలో ప్రభుత్వం చెప్పిన నిబంధన మేరకు కొల్చారం మండల ఏఈఓ అనిత వెంకటాపూర్ గ్రామంలో ని ఐకెపి సెంటర్లో దొడ్డు వడ్లు పూర్తిగా మిల్లులకు చేరుకున్న సందర్భంలో సన్న వడ్లు కొనుగోలు చేసే తరుణంలో స్థానిక ఏఈఓ ద్వారా వడ్ల పరిమాణం పొడవు మరియు వెడల్పు, ప్రభుత్వం నిర్దేశించిన పరికరాల సాయంతో స్థానిక ఏ ఈ ఓ అనిత నిర్ధారించడం జరిగింది. అనంతరం ఏఈఓ మాట్లాడుతూ సన్న వడ్లను మిషన్ ద్వారా ప్యాడి క్లీన్ చేసిన తర్వాతనే కొనుగోలు చేస్తామని, ప్రతి ఒక్క రైతు ప్యాడి క్లీనర్ వడ్లను క్లీన్ గా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనిత ఐకెపి సెంటర్ యశోద రైతులు తదితరులు పాల్గొన్నారు

## శంకర్‌పల్లి కౌన్సిలర పార్శీ రాధ బాలకృష్ణ దంపతులను పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి

- పెళ్లి ఇంట్లో భారీ చోరీ నేపథ్యంలో ఢిల్లీ నుండి నేరుగా శంకర్‌పల్లి వచ్చిన మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.
- డీసీపీ శ్రీనివాస్‌తో ఫోన్లో మాట్లాడిన సబితా రెడ్డి



**శంకర్ పల్లి నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్ పార్సి రాధ బాలకృష్ణ ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగిన నేపథ్యంలో మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంగళవారం నాడు వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఇంట్లో కూతురి పెళ్లి సందర్భంగా మెహందీ ఫంక్షన్ అనంతరం బంగారం పెట్టడానికి వెళ్లగా అందులో ఉన్న సుమారు రెండు కిలోల బంగారం, 80 తులాలు వెండి ఆభరణాలు, రెండున్నర లక్షల రూపాయల నగదు చోరీకి గురైందని రాధ బాలక్రిష్ణలు సబితా ఇంద్రారెడ్డికి వివరించారు.

# తాను మరణించి... మరో నలుగురిలోజీవించాడు

- ఘన నివాళులర్పించిన కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్



**విశాఖపట్నం, నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**

తాను చనిపోతూ మరో నలుగురు ప్రాణాలు కాపాడారు విశాఖకు చెందిన వ్యక్తి. వివరాల్లోకి వెళ్తే... ఈ నెల 17వ తేదీన దువ్వాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వాసిరెడ్డి రామారావు (57) తలకు తీవ్ర గాయాలు కావడంతో స్పృహ కోల్పోయారు,దీనితో స్థానికులు దగ్గర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ లో తీవ్ర రక్తస్రావం అవుతుందని గుర్తించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు ఎంతో శ్రమించారు ,అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో వైద్య బృందం సోమవారం బ్రెయిన్ డెడ్ గా ప్రకటించారు. ఆ తర్వాత అవయవదానంపై వైద్య బృందం వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించారు.. అవయవ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకారం తెలపడంతో ఈ విషయాన్ని జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్లారు.. ఆయన రామారావు శరీరంలో పనిచేస్తున్న ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, అవయవాలను సేకరించేందుకు అనుమతి జారీ చేశారు. సేకరించిన అవయవాలను జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం నలుగురికి కేటాయించారు.. అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు... అలాగే విజయవంతంగా అవయవాలను సేకరించి తరలించిన వైద్య బృందానికి..గ్రీన ఛానల్ ద్వారా అవయవాలు వేగంగా చేరేందుకు సహకరించిన నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. దీనితో రామారావు చనిపోతూ మరో నలుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు.ఘన నివాళి నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన రామారావు పార్ధివ దేహానికి జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 95 ప్రకారం రామారావు మృతదేహానికి గౌరవ వందనం చేస్తూ ఘన వీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం తో పాటు అంతక్రియలు నిమిత్తం పదివేల రూపాయలను కలెక్టర్ అందజేశారు..

### రామారావు కుటుంబం స్ఫూర్తిదాయకం

**-కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్**

కుటుంబంలోని పెద్ద దిక్కుని కోల్పోయిన బాధలో కూడా మరో నాలుగు కుటుంబాల సంతోషం కోసం ఆలోచించిన రామారావు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల మంది రోగులు వివిధ అవయవాలు కోసం ఎదురుచూస్తూ చీకటి జీవితాలను గడుపుతున్నారన్నారు.. అలాంటి వారందరికీ రామారావు కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ధైర్యాన్నిస్తుందన్నారు. అనుకోని ప్రమాదం వలన కుటుంబ సభ్యులకు కోల్పోయినప్పుడు కుటుంబ సభ్యులు ధైర్యం తెచ్చుకొని వేరొకరి జీవితాలకు కొత్త వెలుగులు నింపేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రామారావు రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ ధరించలేదని కాబట్టే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటం వలన మృతి చెందారన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించటం తప్పనిసరి చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవయవదానంపై విస్తృత ప్రచారం చేస్తూ అవయవ దానాలకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్న జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు కృషి అభినందనీయమన్నారు.. మరింతగా అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా సూచించారు..

### విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

–డాక్టర్ కే రాంబాబు, రాష్ట్ర కోఆర్డినేటర్, జీవన్ దాన్

అవయవ దానంపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది.. అందువల్లనే ఈ మధ్యకాలంలో అవయవాలు దానం చేసేందుకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ముందుకు వస్తున్నారు.. అవయవాల కోసం రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో రోగులు ఎదురుచూస్తున్నారు.. ఇలా అవయవ దానం చేసేందుకు ముందుకు రావడం ద్వారా వారి జీవితాల్లో నూతన వెలుగులను నింపిన వాళ్లమవుతాం.. అవయవ దానం పై ఉన్న అపోహలను వీడి అవయవాల కోసం ఎదురుచూస్తున్నటువంటి వారికి అండగా నిలవాలి..

## ఇందిరమ్మ రాజ్యం రావాలన్న, వై ఎస్ ఆర్ రాజ్యం కావాలన్న కాంగ్రెస్ రావాలి

**విశాఖపట్నం, నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**




మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 107 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి మద్దిలపాలెం తెలుగు తల్లి విగ్రహం వద్ద ఇందిరా గాంధీకి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రియాంక మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలంతా సుబిక్షంగా బ్రతికారని అందుకే ఇందిరమ్మను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు, ఇందిరమ్మ ఆశయాలతో పాలించిన వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందింది, 2019 కి ముందు ప్రజలు వై ఎస్ ఆర్ రాజ్యం కావాలని వైసీపీని గెలిపించారు కాని వైసీపీ పాలన తరువాత వై ఎస్ ఆర్ రాజ్యం అంటే ప్రజలు భయపడుతున్నారు రాజన్న రాజ్యం పేరుతో మా నాయకుడు వైఎస్ ఆర్ బొమ్మ పెట్టుకొని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ గత 5 సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకున్నారని అనేక దుర్మార్గలు చేసారు,ఇందిరమ్మ రాజ్యం అందించిన దివంగత నేత వై ఎస్ ఆర్ మా పార్టీ నాయకుడని , ఆయన రక్తంలో కాంగ్రెస్ ఉంది, వై ఎస్ ఆర్ పేరు ఎత్తే అర్హత యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి లేదు. వై ఎస్ ఆర్ పేరు కి కలంకం తెచ్చారు, మహా నేత వై ఎస్ ఆర్ పేరు కి తిరిగి గౌరవం తీసుకొచ్చేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేస్తాడు, ఇందిరమ్మ రాజ్యం తిరిగి తెస్తాం, ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందం చూస్తామని ఆమె అన్నారు.కాంగ్రెస్ హయాంలోనే ఆరిలోవ కాలనీ అభివృద్ధి చెందింది ,వై ఎస్ ఆర్ ఉన్నపుడే తూర్పు నియోజకవర్గంలో అడవివరం రోడ్ అభివృద్ధి చెందింది, బి ఆర్ టి ఎస్ రోడ్ వచ్చింది, విమ్స్ ఆసుపత్రి వచ్చింది మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో మహా నేత వై ఎస్ ఆర్ ఆత్మ క్షోభించింది, త్వరలో నియోజకవర్గంలో ఉన్న అన్ని వై ఎస్ ఆర్ విగ్రహాలకు కాంగ్రెస్ జండా కప్పి ఆయన ఆత్మకు శాంతిని చేకూరుస్తాం .వై ఎస్ ఆర్ మా నాయకుడు, మా పార్టీ కాంగ్రెస్. అని జోహార్ ఇందిరమ్మ, జోహార్ వై ఎస్ ఆర్ అని ప్రియాంక నినాదించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మనీష్, జగన్ మురారి, కనకరావు, వెంకట్, గాయత్రి, సుశీల, లక్ష్మి, చైతన్య, సాయి, వరలమ్మా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాప్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- వందమంది అనాధలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు
- జాప్ సభ్యులు రమణకి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం
- ప్రతిసభ్యునికి అండగా ఉంటామని జాబ్ యూనియన్ ఉద్ఘాటన

**విశాఖపట్నం, నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**



జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విశాఖ యూనిట్ ఆధ్వర్యంలో టీఎస్ ఆర్ కాంప్లెక్స్ లో గల అనాధ ఆశ్రమంలో మంగళవారం ఉదయం పది గంటలకు 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. యూనియన్ గౌరవాధ్యక్షులు వై.అప్పలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో విశాఖ జిల్లా యూనిట్ అధ్యక్షులు సింగపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కీర్తన్ ఉపాధ్యక్షులువై. ఆదినారా యణ కార్యదర్శులు వడ్డాది వెంకటేష్,గౌరుపూటి శ్రీనివాసరావు తదితరులు కలిసి సుమారు వందమంది అనాధలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసి పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనియన్ సభ్యులు రమణ కుటుంబపరంగా, ఆరోగ్యపరంగా కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనడం వల్ల అతనికి యూనియన్ తరపు నుంచి ఎనిమిదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఈ సందర్భంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సింగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి సభ్యునికి అండగా ఉంటామని ఇంకా అందరు సహకారంతో ప్రతి సభ్యునికి ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయనున్నామని వివరించారు.త్వరలో యూనియన్ తరపున క్రికెట్ మ్యాచ్ నిర్వహించనునట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు,వడ్డాది ఉదయకుమార్, టీవీ 11 సురేష్, కనకరాజు, గౌరుపూటి శ్రీనివాసరావు,రాపర్తి శ్రీనివాసరావు,బి టీవీ 7 సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 23న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊరేగింపు

**విశాఖపట్నం, నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**



అల్లిపురం వెంకటేశ్వరమెట్ట ప్రాంతంలోని శ్రీ గౌరీ పరమేశ్వరుల 77వ లీలా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అక్టోబరు 26న ప్రారంభమైన ఈ మహోత్సవాలు శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం సామూహిక కుంకుమార్చన జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండపం ఆవరణమంతా ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసితుంది. విద్యుదీపాలంకరణలు, విద్యుత్ కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రసాద వితరణ, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం అధ్యక్ష, కార్యదర్శులు పోలమరశెట్టి వెంకట శ్యామ్ కుమార్, పోలమరశెట్టి శ్రీను తెలిపారు. పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు, భక్తులు అధిక సంఖ్యలో గౌరీ పరమేశ్వరులను దర్శించుకుంటున్నారని పేర్కొన్నారు. మాలదారులకు, సాధారణ భక్తులకు ప్రతిరోజు అన్న సమారాధన కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు. మండపం ఆవరణలో ఈనెల 20న అయ్యప్ప స్వామి అంబలం పూజ నిర్వహిస్తున్నామని చెప్పారు. 23న మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన, సాయంత్రం 4 గంటల నుంచి శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగిస్తామన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీ డ్రా, జబర్దస్త్ కళాకారుల కార్యక్రమం, డాన్స్ బేబీ డాన్స్, పులి వేషాలు, కాళికామాత, తప్పెట్లు, తాళాలు, బాణాసంచా పేలుళ్లు, కోలాట నృత్యాలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలంతా గౌరీ పరమేశ్వరుల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని గౌరీ పరమేశ్వరుల కృపా కటాక్షాలు పొందాలని కోరారు.

## గురువు పాత్రను పోషించిన విద్యార్థులు

- ఎంపీపీఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవం.



**పెద్దేముల్ నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించారు.నవంబర్14ను పురస్కరించుకొని మంగళవారం ఎంపీపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు.. గురు పాత్ర పోషించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మీరు ఉన్నత స్థానంలో ఉండాలంటే, గురువులు బోధించే పాఠాలను శ్రద్ధతో విని నిత్యం వాటిని ఆచరిస్తూ ఉండాలని వివరించారు. ఈ మేరకు విద్యార్థులు ఈ ఒక్కరోజు ఉపాధ్యాయ పాత్రను పోషించినందుకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అక్షరాన్ని నేర్చుకొని భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయులుగా ఎదగటానికి నిత్యం పుస్తకాలతో పోటీ పడతాము అని విద్యార్థులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అక్షయ, ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, శృతి, నాజియా బేగం, సంతోష, శిరీష, రెహనా బేగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు

- కొడకాంచి సుదర్శన్ గౌడ్

**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 19.( ప్రజాక్షేత్రం)**



నర్సాపూర్ నియోజవర్గం శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముట్ల గ్రామం వద్ద ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతు ఇందిరాగాంధీ మన మెదక్ జిల్లా నుండి పార్లమెంట్ సభ్యురాలుగా పోటీ చేసి గెలిచి భారత దేశ తొలి మహిళా ప్రధాని మంత్రిగా ఉన్న సమయంలో మెదక్ జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసారు, ఇందిరా గాంధీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసారని ఆమె హుక్కు మహిళా అని వివరించారు. ఈ కార్యక్రమం మంతూరి రమేష్ జంగం వెంకటేష్ నరసింహ చారి రామచంద్రరావు కర్రే రాములు స్వామి రాజు నాయక్ మాన్సింగ్ నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దోమలు బాబోయ్.. దోమలు..!

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 20 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం గ్రామంలో దోమలతో బెంబేలెత్తుతున్న ప్రజలు దోమలకు ఆవాసంగా డ్రైనేజీ కాలువలు. .. సీజనల్ వ్యాధులు ప్రబలుతాయేమోనని భయాందోళన లలో ప్రజలు.. ప్రజల ఆరోగ్యం పై నిర్లక్ష్య ధోరణిలో అధికారులు.. ప్రభుత్వం మారి నా, అధికారుల తీరు మారధా..ఝరాసంగం గ్రామా ల్లో దోమల విజృంభణ పెరిగిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర్య విహారం చేస్తూ ప్రజలను కుడుతూ రోగలబారిన పడేలా చేస్తున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమ కాటు నుండి తప్పించుకో లేకపోతున్నారు. అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఝరాసంగం గ్రామంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు కాలువలు పొంగి రోడ్ల పైన వర్షపు నీరు, నీరు చేరి దోమలకు ఆవాసాలుగా మారాయి .దోమల స్వైర విహారం ఎక్కువైందని, గ్రామాల్లో దోమల బెడద పోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఉదయం, రాత్రి జనానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. ఆపై వీధివీధిలోనూ దోమలు రయ్ రయ్ మంటూ స్వైర్య విహారం చేస్తూ ఇంట్లోకి వచ్చేస్తున్నాయి. జనం నానా అవస్థలు పడుతున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. దోమ కాట్లతో కాళ్లు, చేతులు మండిపోతున్నాయిని వాపోతున్నారు. గ్రామాల్లోని కాలువల్లో నీరు నిల్వ ఉండి, దోమలు స్వైరవిహారం చేయడంతో, వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. దీంతో పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపాలై జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తున్నది.గత వారం రోజులుగా, గ్రామంలో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల భయానికి సాయంత్రం 6 గంటలకే తలుపులు వేసేసుకుంటున్నారు. ప్రజలు వారి నివాసాల్లో దోమల నియంత్రణ మందులు ఎన్ని వాడుతున్నా, ఫలితాలు కనిపించడం లేదని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామంలో మురికి కాలువ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, దోమలు వాటిని ఆవాసంగా చేసుకొని, ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దోమలు విజృంభిస్తుండడంతో



కాలువల వద్ద పిచికారీ, ఫాగింగ్ చేసి, దోమలను అరికట్టాలని,సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలు విపరీతంగా వస్తున్నాయని సాయంత్రం వేళలలో ఫాగింగ్ చేయాలని, అధికారులు స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.వర్షాలు కురుస్తుండడంతో, నీటి నిల్వలు పెరిగిపోతున్నాయి. ఇంటి పరిసరాల్లో, ఉన్న గుంతలలో నీరు నిలువ ఉండడంతో, అక్కడ ఆవాసాలు ఏర్పాటు చేసుకొని, వృద్ధి చెందుతున్నాయి. వర్షాలకు పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా మారుతుంది. మురికి కాలువలు గుంతలు నీటి నిలువలు కేంద్రాలు, దోమల ఉత్పత్తికి నిలయాలుగా మారుతున్నాయి. గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పగలు రాత్రి అని తేడా లేకుండా జలగల్లాగా పట్టిపీడిస్తున్నాయి. పలు కాలనీల్లో ప్రజలకు కంటిమీద కునుకు కరువైంది. దోమల నివారణకు ప్రతి ఇళ్లల్లో కాయిల్స్, లిక్విడ్ సీసాల వినియోగానికి వందల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అయినా దోమల బెడద పోవడం లేదు.అసలే వర్షాకాలం, అపరిశుభ్రత ఆపై చీకటి పడితే చాలు, ఏ వార్డుకి వెళ్ళినా దోమల మోత వినిపిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న, మండల అధికారులు మాత్రం ఆ దిశగా దృష్టి సారించడం లేదు అని చర్చించుకుంటున్నారు. జిల్లా మండల ఉన్నతాధికారులు



స్పందించి, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని, ఝరాసంగం మండలం లోని గ్రామంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పశు వైద్య శిబిరాలతోనే పశు సంపద

**- డి డి ఎస్ కె వి కె శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్**



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 20 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరసంగం మండల పరిధిలోని కృష్ణ పూర్ గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ , డి డి.స్ . కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల పశు వైద్యధికారి డా. హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారిత విర్యం వల్ల ఆడ దూడలు పుట్టేలా చేసి పాడి రైతులు ఆదాయం పొందాలి, గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోషకాలు గల మేత దానా , మినరల్ మిక్సర్ పశువులకు అందించాలి అని అన్నారు ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్తిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు పాడి రైతులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య ఓఎస్ శివ కుమార్ , కృష్ణ,వీఎ రాములు గోపాలమిత్ర లు రమేష్, శ్రీకాంత్ ,అశోక్ , శ్రీనివాస్ పాడి రైతులు పాల్గొన్నారు

## గూడూరు శ్రీగురుపీఠంలో ప్రధాన అర్చకులు వంశీకృష్ణ ప్రత్యేక పూజలు

**- గూడూరు బాలలయంలో స్వామివారికి ప్రతిరోజు కొనసాగిన ప్రత్యేక పూజలు...**



**సంగారెడ్డి జిల్లా నవంబర్,19. (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా రాష్ట్రంలోనే ఆధ్యాత్మికతకు మారుపేరుగా వెలుగొందబోతున్న మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో అదే గ్రామానికి చెందిన స్వర్గీయ పెద్దగోని జిన్నారం పెద్దగోని అంజమ్మ - లింగయ్య గౌడ్ పుణ్య దంపతుల కుమారుడు బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీగురుపీఠం ట్రస్ట్ పౌండర్ చైర్మన్ ప్రముఖ సంఘ సేవకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్- రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగురుపిఠంలోని బాలాలయంలో మంగళవారం నాడు దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ప్రత్యేక పూజలలో భాగంగా శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రోజు స్వామివారికి మహా పూజలు నిర్వహించడం జరుగుతుంది . ఈసందర్బంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నేడు దత్తాత్రేయ స్వామి సాయిబాబా. సుబ్రహ్మణ్యం స్వామి. వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఆవు పాలు నెయ్యి తోవిగ్రహాలకు అభిషేకం హారతి నిర్వహించడం జరిగిందని. ప్రతిరోజు పూజా కార్యక్రమంలో ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ప్రధాన అర్చకులు వంశీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం సూర్య కుమార్ గౌడ్. కె.సత్యనారాయణ గౌడ్. . బ్రహ్మచారి. భానూరి గోనయ్య గౌడ్.మల్లయ్య గొల్ల అంజయ్య భక్తులు పాల్గొన్నారు

## మహమ్మద్. జహీర్ ఇక్బాల్ చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టరేట్




**నర్సాపూర్ నియోజవర్గం ,నవంబర్19 (ప్రజాక్షేత్రం)**

గత 20 సంవత్సరాల సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ మరియు ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ తన వంతుగా సేవలను అందిస్తూ మరి యు మానవ హక్కుల సంఘంలో చురుకుగా పని చేస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు న్యాయం ఇప్పించడంలో కృషి చేస్తున్నందుకు గాను అతని సేవలను గుర్తించి అమెరికన్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ ను చెన్నైలో జరిగిన కార్యక్రమంలో మహమ్మద్. జహీర్ ఇక్బాల్ కు ప్రదానం చేశారు.జహీర్ ఇక్బాల్ మాట్లాడుతూ, నాకు డాక్టరేట్ ఇచ్చిన అమెరికన్ యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూఈ గౌరవ డాక్టరేట్ స్ఫూర్తితో భవిష్యత్తు లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటానని ఈ సందర్భంగా తెలియజేసారు.

## పేదరిక నిర్మూలనలో శ్రీమతి ఇందిరాగాంధీ గారి సేవలు మరువలేనివి ఎమ్మెల్యే జారె



**చంద్రుగొండ నవంబర్ 19 (ప్రజా క్షేత్రం):**

మండలంలో నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయు శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి వేడుకలు నిర్వహించన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు భారత దేశ మొదటి మహిళా ప్రధాని కీ,,శే,, శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు వీరు మాట్లాడుతూ మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహెూన్నత నాయకురాలు ఇందిరా గాంధీ గారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారిక బాటలు వేసిన ఇందిరా గాంధీ గారు.ఇందిరాగాంధీ 107 వ జయంతి సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబం చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు.గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియను మొదలు పెడుతున్న విషయాన్ని గుర్తు చేశారు.గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించినా కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్యా నాయక్ గారు కృష్ణారెడ్డి గారు సారేపల్లి శేఖర్ గారు దిశా కమిటీ అధ్యక్షులు బొర్ర సురేష్ గారు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


## డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ సంఘాల మహిళలకు అవార్డు

**- తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 20 జహీరాబాద్( ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజయోత్సవాల





సందర్భంగా ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ పురస్కారాలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వ్యవసాయంలో విశేష సేవలు అందించినట్టువంటి వారికి పురస్కారాలు రాష్ట్ర వ్యాప్తంగా నలుగురికి అందించినారు. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ మహిళా సంఘానికి చెందిన మహిళా రైతు చిరుధాన్య పంటల్కెనటువంటి కొర్ర, సజ్జ, సామ, జొన్న మొదల్కెన పంటలను పండించినందుకుగాను ఈ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పిసిసి అధ్యక్షులు మహేష్కుమార్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చ్కైర్మన్యం. కొందండ రెడ్డి ప్రజా ప్రతినిదులందరు కలిసి జడల చంద్రమ్మ బిడకన్నె గ్రామనికి చెందిన మహిళను సత్కరి ంచడం జరిగింది. ఈ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో మెట్లకుంట గ్రామానికి చెందిన సూర్యకళ, అర్జున్నాయక్ తాండకు చెందిన చాందిబాయి, డిడియస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ టి. మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు

- పొలం బాట
- డిడిఎస్ కె,వి,కె శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రమేష్

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 20 (ప్రజాసేత్రం)జహీరాబాద్**

జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలం గొట్టిగర్పల్లి గ్రామం కి డిడిఎస్ కె వి కె ఆధ్వర్యంలో శిక్షణ లు తరగతులు మల్లారెడ్డి యూనివర్సిటీ నుండి అగ్రికల్చర్ చదివే విద్యార్థులు గొట్టిగర్ పల్లి గ్రామానికి వచ్చి విద్యార్థులు గ్రామంలో ఉన్న రైతులతో కలిసి ఒక్కొక్క రైతుతో ఒక్కొక్క విద్యార్థి గ్రామంలో ఉన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు pra భాగస్వామ్య గ్రామీణ అంచనా రైతులతో మాట్లాడుతూ విద్యార్థులు వాళ్ల సమస్యలు అడిగి తెలుసుకుని మీ



గ్రామం లో ఇంక నెలలు రైతులతో ఉంటామని సలహాలు సూచనలు ఇస్తా మని చెప్పారు డిడిఎస్ కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియాంక, డాక్టర్రమేష్ఈ కార్యక్రమంలో సిద్దయ్య, నారాయణ సిద్ధప్ప, రాధా కృష్ణ ,ప్రశాంత్, రాములు







## శంకర్‌పల్లి మాజీ ఎంపిటిసి బొమ్మన్న గారి కృష్ణ మొదటి వర్ధంతి నిర్వహించిన కుటుంబ సభ్యులు...




**శంకర్ పల్లి నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మాజీ ఎంపీటీసీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కురుమ సంఘం మాజీ సెక్రెటరీ, శంకర్ పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపక అధ్యక్షులు, శంకర్ పల్లి మండల బిసి ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ టి పి సి భూ బాధితుల సంఘం అధ్యక్షులు, పటాన్చెరు వెంకటకృష్ణ కాంటా వెజిటబుల్ మార్కెట్ అధినేత, బొమ్మన గారి కృష్ణ ప్రథమ వర్ధంతిని కుటుంబ సభ్యులు శంకర్ పల్లిలో గల మనీ గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రమశిక్షణ ఊపిరిగా, కష్టమే ఇష్టంగా నిరాడంబతరమే ఆలంబనగా చెరగని నవ్వుతూ ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎల్లప్పుడూ సమాజ హితం కోసం పరితపిస్తూ అందరి హృదయలలో మంచి పేరు సంపాదించుకున్న కీర్తిశేషులు బొమ్మను గారి కృష్ణ మా నుండి మీరు భౌతికంగా దూరమైన నేటితో ఒక సంవత్సరం గడిచిన మీ మధుర స్మృతులు మా మదిలో ఎల్లప్పుడూ మెదులుతూనే ఉంటాయని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబం యొక్క పెద్దదిక్కు అయినటువంటి బొమ్మనగారి కృష్ణ భౌతికంగా మాకు లేకున్నా కానీ ప్రజల హృదయాలలో చిరస్థా యిగా నిలిచినందుకు మేము ఎంతో సంతోషిస్తున్నామని అదేవిధంగా ప్రతి ఒక్క పేద ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా నేనున్నాను అని ముందుండే వ్యక్తి బొమ్మనగారి కృష్ణ అని వాళ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ భానూరి వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉదయ మోహన్ రెడ్డి, అన్ని పార్టీల నేతలు, కీర్తిశేషులు బొమ్మన్న గారి కృష్ణ కుటుంబ సభ్యులు జైపాల్ యాదవ్, వీరేశం యాదవ్, పాండు యాదవ్, విట్టల్ యాదవ్, ప్రభు యాదవ్, బొమ్మన్నగారి కృష్ణ కుమారులు అయినటువంటి అజయ్ యాదవ్, తదితర బొమ్మన్న గారి కృష్ణ కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## ఛాంపియన్‌గా దమ్మపేట గురుకులం



దమ్మపేట నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):

తెలంగాణ సాంఘిక, సంక్షేమ గురుకులాల 10వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు మరిపెడ గురుకులంలో నిర్వహించారు. ఈ పోటీలో దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలోని గిరిజన సాంఘిక, సంక్షేమ గురుకులం ఛాంపియన్గా నిలిచింది. మొత్తం 50 క్రీడల్లో 31 పథకాలు సాధించిన విజేతగా నిలిపిన పాఠశాల విద్యార్థులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్ గారు ఉపాధ్యాయులు కొనియాడారు

## ధీర వనిత ఇందిరమ్మకు జోహార్లు



ములకలపల్లి నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):

మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి సుమిత్ ఆధ్వర్యంలో జరిగిన ఉక్కు మహిళ భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ గారి 107 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి గారు. కార్యక్రమం లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ భారత దేశంలో హరిత విప్లవం పేదరిక నిర్మూలన పై కృషిచేసిన ఉక్కు మహిళ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా సేవలందించిన ఇందిరాగాంధీ దేశ ప్రజల నుండి దూరమైన నాలుగు దశాబ్దాలు కావస్తున్న దేశ ప్రజల గుండెల్లో ఆమె స్థానం సుస్థిరమైనది అన్నారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు షేక్ ఖాదర్ బాబా అనంతుల సత్యనారాయణ గాడి తిరుపతిరెడ్డి శనగపాటి రవి సురభి రాజేష్ తాటి భద్రం త న్నీరు లోకేష్ వల్లెపు మహేష్, సతీష్, యువజన కాంగ్రెస్ నాయకులు నల్లి రాము మహేష్ రెడ్డి ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు సోయం నాగరాజు నివాళులు అర్పించారు......

## ఘంగా సౌడమ్మ బోనాలు



మాక్లూర్ నవంబర్ 19 (ప్రజాక్షేత్రం )

మాక్లూర్ మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సౌడమ్మకు బోనాలు నాల్గవ రోజు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి యాదవ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు





(ప్రజాక్షేత్రం):
అశ్వరావుపేట

అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామంలోని వెంకమ్మ చెరువు వద్ద ఏర్పాటుచేసిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా మాజీ ఎమ్మెల్యేలు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ స్వామి,జూపల్లి రమణ రావు, యు.ఏస్ ప్రకాశ్ రావు,భూక్యా ప్రసాద్,మోహన్ రెడ్డి, తాడేపల్లి రవి, జుజ్జూరి వెంకన్న బాబు, అన్నపురెడ్డిపల్లి మండల %దీ=ూ% అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, లక్ష్మణ్ రావు,తాళం సూరి,పుట్టా సత్యం,తదితరులు ఉన్నారు.

## లగచర్ల ఘటనపై హైకోర్టులో
# పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్

హైదరాబాద్ నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):


వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి ఘటన తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓవైపు బీఆర్ఎస్ పార్టీ నేతల హస్తం ఈ దాడి వెనుక ఉందనే ఆరోపణలు వినిపిస్తుండగా.. తమపై కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని గులాబీ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో నరేందర్ రెడ్డి ఉన్నారు. అయితే పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. రిమాండ్‌ను కొట్టివేయాలని నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

### అసలేం జరిగింది..

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందు కోసం దుద్యాలలో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.

### కలెక్టర్‌పై దాడి..






వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్‌పై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే కేసులు నమోదు చేశారు. జిల్లా కలెక్టర్‌పై దాడికి దిగేలా ప్రజలను రెచ్చగొట్టిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. నిందితుడు పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు సురేశ్ అని పోలీసులు స్పష్టం చేశారు. ఈ దాడి జరిగే సమయానికి ముందు పట్నం నరేందర్ రెడ్డితో పదుల సంఖ్యలో ఫోన్ కాల్ చేసి సురేశ్ మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. ఇక పట్నం నరేందర్ రెడ్డి సైతం.. ఓ వైపు సురేశ్‌తో మాట్లాడుతూనే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తో ఫోన్లో మాట్లాడినట్లు విచారణలో వెల్లడైంది. ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు డీజీపీ ఇప్పటికే సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. పట్నం నరేందర్‌రెడ్డికి ప్రధాన అనుచరుడుగా ఉన్న సురేశ్‌పై ఇప్పటికే అత్యాచారం కేసుతో సహా వివిధ కేసులు సైతం నమోదయ్యాయి. అయితే గతంలో సురేష్‌పై నమోదయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది.

## అర్గూల్ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు






నిజామాబాద్ నవంబర్:19(ప్రజాక్షేత్రం):

నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం ఆర్గూల్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు.దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్టిఏ వివేకనంద రెడ్డి, ఉమామహేశ్వర్, శ్రీనివాస్, జక్రాన్ పల్లి ఎస్సై తిరుపతి, పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు నియమా నిబంధనాలను గురించి వివరంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, క్యాషియర్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గొర్త రాజేందర్,విడిసి సభ్యులు,గ్రామ ప్రజలు, యువకులు తదితలు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించిన ఆర్టిఏ అధికారులు






నిజామాబాద్ నవంబర్:19(ప్రజాక్షేత్రం):

జక్రాన్‌పల్లి మండలం ఆర్గుల్ బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో మంగళవారం ఆర్టిఏ అధికారులు సరదాగా విద్యార్థులతో గడిపారు. విద్యార్థులు వేసిన బొమ్మలను చూస్తూ వారిని అభినందించారు.అలాగే వారు చెప్పే పద్యాలను విని విద్యార్థులను పొగిడారు అనంతరం హాస్టల్ నందు భోజనం చేసి విద్యార్థులను భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిటిఓ ఉమామహేశ్వరరావు, ఎం వి ఐ వివేకానంద,ఎం వి ఐ శ్రీనివాస్,రాహుల్,కిరణ్, మాజీ సర్పంచ్ గోర్తా రాజేందర్, హాస్టల్ వార్డెన్ రాము ఏపిడిఓ నరసయ్య శ్రీనివాస్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ హయాంలో వినియోగదారులకు మెరుగైన రక్షణ

నిజామాబాద్ నవంబర్:19(ప్రజాక్షేత్రం):

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక వినియోగదారుల రక్షణ చట్టంలో అనేక రకాల సంస్కరణలు తీసు కువచ్చారని వినియోగదారుల రక్షణ కొరకు పగడ్బందీ చర్యలు తీసుకోబడ్డాయని నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారా యణ గుప్త అన్నారు. నిజామాబాదులోని మహేశ్వరి భవన్లో కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ )జాతీయ సదస్సులో భాగంగా రెండవ రోజున మంగళవారం నిర్వహించిన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండ్య విశిష్ట అతిథిగా, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా లక్ష్యంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. వినియోగదారుల రక్షణ కోసం స్వచ్ఛందంగా సిసిఐ రెండు రోజులపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో భాగస్వామి అయిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులను ఎమ్మెల్యే స్వయంగా అభినందించారు.దేశవ్యాప్తంగా వినియోగా దారులకు






వెన్నుదన్నుగా సిసిఐ జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండ్య వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలో దేశవ్యాప్తంగా వినియోగ దారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక సంస్థగా కన్స్యూమర్ కాన్ఫిగరేషన్ ఆఫ్ ఇండియా సి సి ఐ గుర్తింపు పొందింది అన్నా రు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో దశాబ్దాల కాలంగా వినియోగ ఉద్యమంలో అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ప్రతినిధులతో సిసిఐ ఏర్పడ్డాయి క్రియాశీలక భూమిక నిర్వహిస్తున్నదన్నారు. భారత ప్రభుత్వం%y% వినియోగదారుల సంక్షేమం కొరకు తీసుకునే అనేక రకాల చర్యలలో సంప్రదిస్తున్నారాన్నారు. ఇందూర్ విని యోగ దారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెందోట అనిల్ కుమా ర్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి.యన్.వర్మ, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, రాజుల రామనాథం, యాటకర్ల దేవేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి ప్రవళ్ళిక ఆద్వర్యంలో నేటి వినియోగదారుల జాతీయ సదస్సు జరిగింది.మునిసిపల్ అడిషనల్ కమిషనర్ యన్, శంకర్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి యస్.కె. రసూల్ బీ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి.వాసురాంలు వినియోగదారుల హక్కుల ప్రాదాన్యత మరియు ఆహార కల్తీ పై అవగాహన కల్పించారు.

## విజయోత్సవాల నిర్వాహణపై అధికారులతో సమావేశం



నారాయణపేట పట్టణం నవంబర్ 19 (ప్రజాక్షేత్రం,):

నారాయణపేటలో ఈనెల 20న నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలపై అధికారులతో మంగళవారం కలెక్టరేట్ కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ. రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ సంగీత పుంజల ఆధ్వర్యంలో అంజన ఫంక్షన్ హాల్లో విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సౌండ్ ,లైటింగ్ కళాకారులు భాస చేసేందుకు వసతులు తదిత సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంగారెడ్డి జిల్లా
నవంబర్ 19
(ప్రజాక్షేత్రం)

జహీరాబాద్ పట్టణం భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో ఇందిరా గాంధీ విగ్రహానికి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి,మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్,మాజీ వైస్ యం.పి.పి.వి.రాములు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి,అక్షయ్ జాడే,రాములు,బర్కత్ నిజాం, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులకు నోచుకోని ప్రధాన రహదారి




అశ్వారావుపేట నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):

మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై గోతులు ప్రయాణికులకు, వాహనదారులకు నరకాన్ని చూపిస్తున్నాయి. పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారిపై ఏర్పడ్డ పెద్దపెద్ద గోతులు కారణంగా భారీ లోడుతో వెళ్లే వాహనాలు తరచూ మరమ్మతులు గురవుతున్నాయి. తాజాగా మంగళవారం ఉదయం రింగ్ రోడ్ సెంటర్లో రెండు వాహనాలు గోతులో పడి మరమ్మతులకు గురై రోడ్డుపై నిలిచిపోయాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# చరిత్రను వక్రీకరిస్తూ చిత్రనిర్మాణాలు

- కంగనా రనౌత్ ఎమర్జెన్సీ చిత్రంపై భట్టి ఆక్షేపణ
- ఇందిరాగాంధీపై తప్పుడు ప్రచారాలు తగవని హెచ్చరిక



**హైదరాబాద్,నవంబర్19ప్రజాక్షేత్రం:**

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించి లబ్ది పొందాలని చూస్తున్న వారు ఇందిరా గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమర్జెన్సీ సినిమా ద్వారా నటి కంగనా రౌత్ అదే చేశారని మండిపడ్డారు. సినిమాలో నటిస్తున్న కంగనా రనౌత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. 2025 జనవరిలో ఎమర్జెన్సీ సినిమా విడుదల కానుంది. దేశ చరిత్రపై అవగాహన లేని వారు కావాలని సినిమాలు చేస్తున్నారని కంగనా రనౌత్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి మల్లు భట్టి విక్రమార్క నివాళి అర్పించారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాదు. అందరు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు ఆమె తీసుకుందని ఉద్ఘాటించారు. దేశాన్ని గొప్ప అగ్రగామిగా నిలబెట్టేందుకు చాలా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. అనేక వర్గాలను ఒకే తాటిపై నడిపిన ఘనత ఇందిరా గాంధీది అని కొనియాడారు. దేశ సుస్థిరత కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన ఘనత ఉక్కు మహిళ ఇందిరా గాంధీది అని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ ఈ దేశంలో పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చాలా సంస్కరణలు తీసుకు వచ్చిందని గుర్తుచేశారు. ఆమె స్పూర్తితో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకోని వస్తామని ఉద్ఘాటించారు. ఇందిరాగాంధీ స్పూర్తితో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనతో కులగణన చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు.కులగణన దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలబడుతుందని అన్నారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా ఈ కులగణన ఉండబోతుందని చెప్పారు. వరంగల్ నగరంలో ఈరోజు ఇందిరా గాంధీ స్పూర్తితో ఇందిరా మహిళ శక్తి పేరుతో మహిళలను అనేక రంగాల్లో తీర్చిదిద్దుతామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ , బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇద్దరు ఒక్కటేనని విమర్శించారు. లగచర్లలో అమాయక గిరిజనులను ఒక రాజకీయ పార్టీ రెచ్చగొట్టి కలెక్టర్ పైన దాడి చేయించారని ఆరోపించారు. ప్రజల దగ్గర నుంచి బీఆర్ఎస్ హయాంలో బలవంతంగా భూములు లాక్కున్నారని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.

## శంకర్‌పల్లి మున్సిపల్‌లో ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించిన మాజీ సర్పంచ్ : బిస్సోల్ల శ్రీధర్



**శంకర్ పల్లి నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ అయినటువంటి ఇందిరా గాంధీ జయంతిని శంకర్ పల్లి మాజీ సర్పంచ్ బి సోలార్ శ్రీధర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశానికి ఒక మహిళగా ఎంతో సేవలందించినటువంటి ఇందిరాగాంధీ జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ శంకర్ పల్లి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బీడీఎల్, ఆయుధ కర్మ గారాలను స్థాపించినటువంటి ఇందిరా గాంధీని ఆయన ఎంతో గొప్ప వ్యక్తిగా కొనియాడారు, ఎందుకనగా ఈ ప్రాంత ప్రజలకు ఈరోజు ఉన్నటువంటి ఈ ఆయుధ కర్మాగారాలలో లక్షలలో జీతాలు వస్తున్నందున మాజీ ప్రధాని అయినటువంటి ఇందిరాగాంధీని స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఆమెను స్మరించుకున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు



**పెద్దేముల్ నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలను పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి ఒకరికొకరు పంచుకొని, సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని పెద్దేముల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురు రోగులకు,పండ్ల పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో టి.పి.సి.సి. మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్ కోట్పల్లి మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ పి.బుజ్జమ్మ,ఎ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి సయ్యద్ మీనజ్ ,గ్రామ కమిటి అద్యక్షుడు డివై నర్సింలు,మాజీ ఉప సర్పంచ్ కొహిర్ గోపాల కృష్ణ,బి. సి.సెల్ మండల ఉప అద్యక్షుడు అనంద చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల పెంటప్ప,మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల గోపాల్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎక్బల్, వార్డు సభ్యులు సాయిబాబా, నల్ల వెంకట్ రెడ్డి ,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విజయవంతంగా కుటుంబ సర్వే!




**హైదరాబాద్ నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే 2024,విజయవంతంగా సాగుతోంది. అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే దేశమం దరి దృష్టిని ఆకర్షిస్తోంది. నవంబర్ 6న ప్రారంభమైన ఈ సర్వే.. 12 రోజుల్లోనే సగానికిపైగా పూర్తయింది. ఆదివారం (నవంబర్ 17) నాటికి 58.3% సర్వే పూర్తయింది. సర్వేలో ముందుగా నవంబర్ 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఇళ్ల గణన ను ప్రభుత్వం చేపట్టింది. సర్వేలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 1,16,14,349 ఇళ్లను గుర్తించింది. నవంబర్ 9వ తేదీ నుంచి ఇంటింటి వివరాల సర్వే ప్రారంభించింది. మొత్తం రాష్ట్రంలో ఇప్పటివరకు 67,72,246 గృహాల సర్వే పూర్తయింది. నవంబర్ 17 నాటికి సర్వే పూర్తయిన ఇండ్లు: గ్రామీణం: 64,41,183 పట్టణం: 51,73,166
మొత్తం: 1,16,14,349 బ్లాకులు గ్రామీణం: 52,493 పట్టణం: 40,408
మొత్తం: 92,901

**ఎన్యుమరేటర్లు:**

గ్రామీణం: 47,561 పట్టణం: 40,246 మొత్తం: 87,807జిల్లాల వారీగా సర్వే పురోగతిలో ములుగు (87.1% ), నల్గొండ (81.4%) జిల్లాలు ముందంజలో ఉన్నాయి. జనగాం (77.6%), మంచిర్యాల (74.8%), పెద్దపల్లి (74.3%) తర్వాత వరుసలో ఉన్నాయి. జన సాంద్రత ఎక్కువగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ సిటీలో 38.3% సర్వే పూర్తయింది.

## భారత దేశపు మొదటి ప్రథమ మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19( ప్రజాక్షేత్రం ):**

శాసనసభ్యులు, సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.. ఇంద్ర గాంధీ చిత్ర పటా నికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, గడ్డం ప్రసాద్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు.

## చీటర్ దీపక్ రెడ్డితో సహా మరో వ్యక్తి రిమాండ్‌కు తరలింపు

- ఇటీవల కాలంలో స్టూడెంట్‌ను అడ్డుపెట్టుకొని మోసాలకు పాల్పడ్డ దీపక్ రెడ్డి.




**పెద్దేముల్ నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**

చీటర్ దీపక్ రెడ్డి మరియు ఇమ్రాన్ లను అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు పెదేముల్ ఎస్సై గిరి తెలిపారు. ఎస్సై గిరి తెలిపిన వివరాల ప్రకారం..ఇటీవల పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ స్టూడెంట్ ను వేధిస్తున్నారని,వారిపై కేసు పెట్టకుండా చూసేందుకు, మీడియాలో పత్రికలలో వారి పేర్లు రాయకుండా ఉండేందుకు రూ.3 లక్షలు డబ్బు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేసి,2.50 లక్షల రూపాయలు తీసుకున్న కేసులోని ప్రధాన నిందితులు %A%1 ) దీపక్ రెడ్డి (%USFI% విద్యార్థి నాయకుడు), %ూ%5) ఇమ్రాన్ లను పెద్దేముల్ పోలీస్ వారు తేదీ 19/11/2024 నాడు అరెస్టు చేసి వారి నుండి 14,000/- రూపాయలు మరియు రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని జుడిషియల్ రిమాండ్ తరలించడం జరిగింది అని ఎస్సై గిరి వెల్లడించారు. అదేవిధంగా ఇదే కేసు విషయమై ఇతర నిందితులుగా రుజువు అయిన %A%2) గౌన్ (నమస్తే తెలరాగాణ రిపోర్టర్), A3) ముకుంద్ రెడ్డి ( సాక్షి రిపోర్టర్), %A%4) లక్ష్మారెడ్డి (ఆంధ్రప్రభ రిపోర్టర్) లు పరారీలో ఉన్నట్లు పోలీసులు వివరించారు.ఇట్టి కేసులో నిందితులు అయిన విలేకరులపైనా మరియు %USFI% విద్యార్థి నాయకుడు పైన జిల్లా కలెక్టర్ మరియు ఆయా శాఖల అధికారులకు సమాచారం పంపించడం జరిగిందని ఎస్ఐ గిరి వెల్లడించారు.ఈ సందర్భంలో ఈ కేసుకు సంబంధించి ఇంకా ఎంత మంది ఉన్నారు అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలాంటి దుర్మార్గపు చర్యలకు, బెదిరుపులకు ఎవరైనా పాల్పడితే,ఇలాంటి వ్యక్తుల ద్వారా ఎవరైనా మోసపోయినటువంటి బాధితులు ఉంటే గనుక పోలీస్ లను సంప్రదించాలని, ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై గిరి మాట్లాడుతూ..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరు అయినా కూడా సహించేది లేదంటూ హెచ్చరించారు.

## సార్.. షాప్‌ను కూల్చేసి మా బతుకు తెరువుపై దెబ్బకొట్టొద్దు



**హైదరాబాద్ నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో సమాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, ఓ సెలూన్ షాప్‌ను కూల్చివేయడంతో బాధితుడి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. ప్లీజ్ నా మంగలి షాప్ కూల్చకండి సార్..బతుకు తెరువుపై కొట్టొద్దని వేడుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. అయినా అధికారులు షాప్‌ను నేలమట్టం చేశారు. చేతి వృత్తిదారులపై అధి కారులు ప్రతాపం చూపిస్తుం డటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. మా పొట్ట కొట్టొద్దని వేడుకుంటున్నారు. మరోవైపు కూల్చి వేతలపై అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి రోడ్డు పక్కన పని చేసుకునే సామాన్యుల మీదేనా మీ ప్రతాపం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నవంబర్ 21న రంగారెడ్డి జిల్లాకు బీసీ కమిషన్ బృందం రాక

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి.



**రంగారెడ్డి జిల్లా నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 21న రంగారెడ్డి జిల్లాకు విచ్చేయనుందని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజ్ గిరి, వికారాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి నవంబర్ 21న రంగారెడ్డి లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ ఛైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించ వచ్చని సూచించారు.వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు,అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించ వచ్చని కలెక్టర్ సూచించారు.

## డిసెంబర్ 5న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ విద్యార్థుల మహా సభను విజయవంతం చేద్దాం

- ఎం ఎస్ ఎఫ్ వికారాబాద్ జిల్లా కన్వీనర్ శివాజీ రావణ్



**తాండూరు నవంబర్ 19(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ ఎం ఎస్ ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తీర్పును అమలు చేయకుండా గత మూడు నెలల నుంచి కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయకుండా అనేక పోటీ పరీక్ష ఫలితాలను విడుదల చేసి మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు అన్యాయం చేస్తుందని అన్నారు. దీనికి నిరసనగా రాష్ట్రంలోని మాదిగ విద్యార్థులను సమాయత్తం చేయుట కొరకు అన్ని ఉమ్మడి జిల్లాలకు మందకృష్ణ మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా సమావేశాలలో పాల్గొంటారు. దీనిలో భాగంగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 5న జరగబోయే ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహాసభను జయప్రదం చేయవలసిందిగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా కో - కన్వినార్ వెంకట్ మాదిగ తాండూరు మండల అధ్యక్షులు, బలు మాదిగ, రమేష్ మాదిగ, శ్రవణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

-ఎర్ర వీరస్వామి మాదిగ



**సూర్యాపేట నవంబర్ 19 (ప్రజాక్షేత్రం):**

చివ్వెంల మండల కేంద్రంలో సూర్యాపేట నియోజకవర్గ కో ఆర్డి నేటర్ ఎర్ర వీరస్వామి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, నియోజకవర్గం ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ హాజరై మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండలో ఈనెల 23 వ తారీఖున జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనా సభకు మండలం నుంచి వందలాదిగా తరలిరావాలని గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి ఆధ్వర్యంలో మాదిగలు 30 ఏళ్లుగా కొట్లాడి భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ద్వారా సాధించు కున్న ఎస్సీ వర్గీకరణను వెంటనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఉద్యోగ ప్రకటనలు ఆపివేసి ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పరచి ఆర్డినెన్స్ తీసుకు వచ్చి ఇప్పటివరకు జరిగిన నోటిఫికేషన్లకు వర్తించేలాగా ఆర్డినెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగస్వామి మాదిగ చివ్వెంల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిరిపంగి నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శులు చెరుకుపల్లి సతీష్ మెలుగురి రాజు మాదిగలు మండల నాయకులు గోపీచంద్ మాదిగ సిరి పంగి నాగరాజు మాదిగ సిరిపంది ప్రవీణ్ మాదిగ నవీన్ మాదిగ కన్నయ్య మాదిగ సోమరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.